# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 31-10-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **స్వాతంత్ర్యానంతరం దేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ కీలక భూమిక పోషించారన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.**
2. **సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.**
3. **ముందస్తు సన్నద్ధత ద్వారానే తుపాను ప్రభావిత నష్టాన్ని నివారించగలిగామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తెలిపారు.**
4. **తుపాను సమయంలో విద్యుత్ శాఖ సిబ్బంది పనితీరు అభినందనీయమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశంసించారు.**

=========================

భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని పటేల్ చౌక్ వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ కు నివాళులర్పించారు.

ఇక గుజరాత్లోని ఏక్తా నగర్ లో ఐక్యతా విగ్రహం వద్ద జరిగిన వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొని.. ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఐక్యతా ప్రమాణం చేయించారు. అనంతరం సరిహద్దు భద్రతా దళం, వివిధ రాష్ట్ర పోలీసు దళాలు చేపట్టిన ఐక్యతా కవాతును ప్రధానమంత్రి వీక్షించారు. ఈ సంవత్సరం, గణతంత్ర దినోత్సవం తరహాలో నిర్వహించిన 'రాష్ట్రీయ ఏక్తా పరేడ్'లో రాంపూర్, ముధోల్ హౌండ్స్ వంటి భారతీయ జాతి శునకాల కవాతు బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ, స్వాతంత్ర్యానంతరం దేశాన్ని ఏకం చేయడంలో వల్లభ్ భాయ్ కీలక భూమిక పోషించారన్నారు. ఏక్ భారత్ – శ్రేష్ట్ భారత్ కు పటేల్ ప్రతీకగా నిలిచారని ప్రధానమంత్రి పేర్కొంటూ,

వాయిస్ 28 సెకన్లు

-------------------------

సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, శ్రీసత్య సాయి, కృష్ణా, ఏలూరు,

తిరుపతి, అల్లూరి సీతారామరాజు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో నిర్వహించిన ఐక్యతా పరుగు, ఐక్యతా దినోత్సవం కార్యక్రమాలలో పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి లో నిర్వహించిన ఐక్యతా పరుగులో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

వాయిస్ 32 సెకన్లు

---------------------------

విభిన్నసంస్కృతులకు కేంద్రమైన భారతదేశంలో ఏకత్వం సాధించడానికి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చేసిన కృషి అనితర సాధ్యమని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. గుంటూరులో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఐక్యతా పరుగులో మంత్రి ఈ రోజు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,

వాయిస్ 28 సెకన్లు

---------------------------

సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ దార్శనికత ద్వారా సమగ్ర భారతదేశం సాధ్యమైందని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ అన్నారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వ యువజన శాఖ మై భారత్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తో కలిసి ఆయన ఈ రోజు ప్రారంభించారు. అనంతరం కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ భారత దేశ ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అని తెలిపారు. ఐక్యతా పరుగు ద్వారా పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ, దేశ సమగ్రతను, ఐక్యతను పెంపొందించుకోవాలని కోరారు.

---------------------------

వర్షాల వల్ల దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గంలోని కోవెలకుంట్ల,సంజామల మండలాల్లో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి నిన్న పర్యటించారు. ఈ సందర్భంగా పంటను నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ప్రతీ రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. రహదారులకు జరిగిన నష్టంపై పూర్తిస్థాయి నివేదికను రూపొందించాలని అధికారులకు ఆదేశించామన్నారు. సాధ్యమైనంత వేగంగా రహదారుల పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని మంత్రి వివరించారు.

---------------------------

తుపాను కారణంగా నష్టపోయిన పంటలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిహారం అందిస్తుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తెలిపారు. ఒంగోలు లోని చెరువుకొమ్ముపాలెం పునరావాస కేంద్రాలలో నిర్వాసితులకు నిత్యవసర వస్తువులను మంత్రి నిన్న పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధితులు పూర్తిగా కోలుకొనేందుకు అవసరమైన అన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు.

---------------------------

---------------------------

ముందస్తు సన్నద్ధత ద్వారానే తుపాను ప్రభావిత జరిగే నష్టాన్ని నివారించగలిగామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో తుపాను బాధితులకు బియ్యం, నిత్యవసర వస్తువులను నిన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతాంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం అందజేస్తాయన్నారు. జిల్లాలో 26 వేల ఎకరాలలో వరి పంట నీట మునిగిందని శ్రీనివాస వర్మ తెలియజేస్తూ

వాయిస్ 31 సెకన్లు

---------------------------

తుపాను సమయంలో విద్యుత్ శాఖ సిబ్బంది పనితీరు అభినందనీయమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశంసించారు. ఈ మేరకు సామజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ, తుపాను ధాటికి.. విద్యుత్ తీగలు తెగిపోయి, స్తంభాలు నేలకొరిగి, సబ్ స్టేషన్లు నీట మునిగిపోయినప్పటికీ తుపాను తీరం దాటిన 24 గంటల్లోనే 100 శాతం విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంలో అధికారులు, సిబ్బంది.నిబద్ధతను కనబరిచారన్నారు. ప్రతికూల పరిస్థితులలో క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క విద్యుత్ శాఖ కార్మికుడు సేవలందించడం హర్షనీయమన్నారు. సంక్షోభ సమయంలో విద్యుత్ ఉద్యోగులు చూపిన ధైర్యం, శ్రమ ప్రజాసేవకు అభినందనలు తెలియజేశారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ- ఏపీఎయిమ్స్ పంట నమోదు యాప్ ద్వారా మాత్రమే పంట నష్టాన్ని అంచనా వేయాలని వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మొంథా తుపాను వల్ల జరిగిన పంట నష్టం అంచనాను పారదర్శకంగా చేపట్టాలని, ఈ-పంటలో నమోదైన వాస్తవ సాగుదారులనే నమోదు చేయాలని సూచించారు.

---------------------------

అల్పపీడనంగా బలహీన పడిన 'మొంథా' తుపాను దక్షిణ చత్తీస్ గడ్ మీదుగా ఉత్తర వాయవ్య దిశగా కదిలి మరింత బలహీన పడుతుందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6 కి.మీ ఎత్తులో విస్తరించి ఉందని, దీని ప్రభావంతో రాష్ట్రం లో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి జి. లక్ష్మీ తెలియజేశారు.

=====================